


# అద్దంలో చందమామ

కాలెపు శివశేఖర్

**అందాన్ని** ఆరాధించే హృదయం ఉన్న ప్రతి వాడూ పిచ్చివాడితో సమానం!

ఈ ఉన్మాదం తల కెక్కిన వాడు పెంట కుప్ప మీది గడ్డి పూవును కూడా ఆరాధించేసే ప్రమాదం ఉంది.

ఏం! గడ్డి పూవు అందంగాఉండదా? ఉంటుంది!

ఆ మాటకొస్తే బురదలో పొర్లాడే పంది కూడా అందంగానే ఉంటుంది. కాకపోతే ఆరాధించే హృదయం ఉండాలి. ఆ హృదయానికి స్పందన కలగాలి.

రాజారావుకి హృదయం ఉంది.

ఆ హృదయం థార్ ఎడారి అంత విశాలమైంది.

అతని ఎడారి హృదయంలో పచ్చని మొక్కలు మొలకెత్తవు గానీ, ఎండ మావులు మాత్రం లెక్కలేనన్ని—అతను ఆరాధించే అందాలన్నీ ఎప్పుడూ అందీ అందనంత దూరాన ఉంటూ ఉంటాయి.

వాటిని అందుకోవాలనే ప్రయత్నాల్లో రాజారావు తెగ కష్టపడుతూ ఉంటాడు.

ఒకోసారి రాజారావు స్వభావం చాలా విచిత్రంగా ఉంటుంది.

"ఆడదాన్ని నమ్మకు, నమ్మి వెనకాల పడి నీ కాలాన్ని వృథా చేసుకోవద్దు ..." అంటూ కొలీగ్స్ దగ్గర ఆడదాన్ని

ధ్యేసిమ్మా గంటల కొలదీ ఉపన్యసించే అతను రోడ్డు మీద ఎవరైనా అంద మైన ఆడపిల్ల కన్పిస్తే ఆ పిల్లవెనుక పోతూ ఉంటాడు.

ఎంతదూరమైనా సరే ఆ పిల్లను ఫాలో అయి పోతాడు. అతని ప్రవర్త నను తప్పుగా అర్థం చేసుకున్న ఒక రిద్దరు ఆడపిల్లలు గట్టిగానే మందలించారు. మందలించడమే కాదు, అతని చెంప చెళ్ళు మనిపించారు. అంతటితో అగని మరి కొందరు ఆడపిల్లలు వాళ్ళ వాళ్ళ పెద్ద వాళ్ళకో, లేక కావలసిన వాళ్ళకో రిపోర్టుచేసి, అతని పళ్ళు రాలగొట్టించి, కీళ్ళు పీకించేసిన సన్నివేశాలు కూడా ఉన్నాయి.

ఆ సందర్భాల్లో వారం పదిరోజుల వరకూ హాస్పిటల్ బెడ్ మీద రాజారావు స్పృహలేని స్థితిలో పడి ఉండేవాడు.

ఎవరెంత బుర్రలు బద్దలు కొట్టు కున్నా — ఎంతగా జుట్టు పీక్కున్నా రాజారావు మనస్తత్వం ఎవరికీ అర్థం కాదు.

అర్థం కానప్పుడు ఈ కథంతా ఎందుకు?

అర్థమవ్వాలనే ఇంత కథనూ!

రాజారావు కో స్నేహితుడున్నాడు.

పేరు వెంకటేశం.

వెంకటేశానికి అన్ని విషయాల్లోనూ ఆవేశం ఎక్కువ. ఆయాసం కూడా అంతే ఉంది. వీళ్ళిద్దరికీ చిన్నప్పటి నుంచీ—అంటే గోళీకాయలు ఆడుకొనే వయసునుంచీ—దొంగచాటుగా బీడీలు కాల్చుకొనేటంత మిత్రత్వం ఉంది.

ప్రపంచంలో అతి గాఢంగా ప్రేమించుకొనే ప్రేమికుల్ని సైతం డైనమైట్ పెట్టి విడదీసేయొచ్చేమో గానీ — ఈ మిత్రు లిద్దరి మధ్య మ్యాట్రాన్ బాంబ్ కూడా విఫలమై పోతుంది.

ఈ మధ్యే వెంకటేశానికి పెళ్ళి అయింది.

కట్నం బాగానే పలికింది.

జీవితాంతం ఎంత 'బీర్' తాగినా తరగనంత డబ్బు వచ్చి పడింది. ఇక్కడ 'బీర్' అని ప్రత్యేకంగా అనడం ... బీరంటే వెంకటేశానికి ఎక్కువ మక్కువ. జీవితంలో కొన్ని రోజులు పెళ్ళాం జోలికి పోకుండా ఉండగలడేమోగాని, ఏ ఒక్కరోజైనా బీర్ సేవించకుండా ఉండలేడు.

వెంకటేశం పెళ్ళికి రాజారావురాలేదు.

అందుకు కారణం — అంతకు ముందు రాజారావు ఓ అమ్మాయి వెనుకపడిన కారణంగా ఆ అమ్మాయి తాలూ కున్న అయిదుగురు బాయ్ ఫ్రెండ్స్ (క్షమించాలి. ఆ అమ్మాయి కలియుగ పాంచాలి కాదు.) ఏకమొత్తంగా విరుచుకు పడి అతన్ని విరగదన్నేశారు.

అందువల్ల రాజారావు హాస్పిటల్ పాలై ఉన్న మూలాన వెంకటేశం పెళ్ళికి హాజరు కాలేకపోయాడు.

ఆ తరవాత బయటకు వచ్చాడు కానీ, అప్పటి కింకా వెంకటేశం పెళ్ళాం కాపరానికి రాలేదు.

కనుక వెంకటేశం పెళ్ళాన్ని రాజారావు చూడలేదు.

రాజారావు హాస్పిటల్ నుంచి తిరిగి రావడం జైలునుంచి విడుదలై వచ్చి నంత ఆనందం కలిగింది వెంకటేశానికి.

మిత్రుడు సురక్షితంగా తిరిగొచ్చిన ఆనందాన్ని పట్టలేక తన పెళ్ళికి పార్టీ ఇవ్వలేదు కూడా కనుక రాజారావుని బార్‌కి లాక్కుపోయాడు.

అక్కడ వాళ్ళిద్దరూ చాలా రాత్రి వరకూ బీర్—విస్కీలలో మునిగి తేలి యాడి ఈలలు కొట్టుకున్నారు.

మత్తు తలకెక్కి ప్రేమగా తిట్టు కున్నారు — ప్రేమగా గిల్లుకున్నారు. చివరికి కొట్టుకున్నారు — ఆనక ఒకే రిక్షాలో బ్రోతల్ హౌస్‌కి పోయారు.

రెండు రోజుల అనంతరం ఇద్దరూ కంబైన్డ్‌గా ఒకే సెక్స్ స్పెషలిస్టు దగ్గర రోగాలు వదిలించుకున్నారు.

ఆ తరవాత మరో రెండు నెలలకు వెంకటేశం భార్య రెండు లారీల సారెతో కాపరానికి వచ్చేసింది.

ఆ వెనువెంటనే వెంకటేశం రాజా రావుకి ఫోన్ చేశాడు.

"హల్లో ... రాజా ..."

"ఏమిట్రా, వెంకూ!"

"నీ కో గుడ్ న్యూస్."

"వాట్ ..."

"నా పెళ్ళాం కాపరానికి వచ్చింది." వాడి పెళ్ళాం కాపరానికి వస్తే నాకు గుడ్ న్యూస్ ఏమిటబ్బా—అను కొని, బొత్తిగా ఏమీ అర్థం కాక రిసీవర్‌తో బుర్ర గోక్కున్నాను.

"ఏమిట్రా మాట్లాడవు?"

"ఏం మాట్లాడమంటావురా?"

"సాయంత్రం మా ఇంటికివచ్చెయ్"

"అలాగే."

"మా ఆవిడ చేతిమీదుగా కాఫీ ఇప్పిస్తానోయ్."

"అదే కుదర్దు—నాకు బీర్ కావాలి."

"మా ఆవిడ బీర్ తాగదురా."

"అది కాదోయ్. రాత్రికి నీవు నాకు పార్టీ ఇవ్వాలోయ్."

ఆ సాయంత్రం అయిదు కాక ముందే రాజారావు వెంకటేశం ఇంటికి పరుగుతీశాడు. అతను వెళ్ళేసరికి వెంకటేశం ఇంట్లోనే ఉన్నాడు.

మిత్రుడ్ని ఆహ్వానించి "ఏమేవ్, సుబ్బూ" అంటూ పిలిచాడు వెంకటేశం.

రాజారావుకి ఆ పేరెందుకో నచ్చలేదు. పేరు ఇంత పాత చింతకాయ పచ్చడిలా ఉందే — మరి ఆమె గారు ఇంకెలా ఉంటుందో అని ఆలోచిస్తుండగానే లోపల్నుంచి సుబ్బూ ఉరఫ్ సుబ్బలక్ష్మి వాళ్ళ ముందు కొచ్చేసింది.

"సుబ్బూ! వీడు నా ఫ్రెండ్ రాజా రావు" అంటూ భార్యకు పరిచయం చేశాడు.

సుబ్బలక్ష్మి బోలెడు సిగ్గుపడిపోయి, భరత నాట్య భంగిమలో "నమస్తే" అంది.

రాజారావు ప్రతి నమస్కారం చేయా లనే స్పృహ లేనట్టు నిలువు గుడ్లేసు కొని, ఆమెను చూస్తుండిపోయాడు.

ఇంతటి అపురూపమైన అందాల రాశిని — ఆ బ్రహ్మదేవుడు మందు కొట్టేసి, పొరపాటున భూలోకంలో పుట్టించేశాడా, లేక స్వర్గలోకంలో పుట్టాల్సిన ఈ దేవత మానవకాంతలా జన్మించడం — అందునా వెంకటేశం గాడికి పెళ్ళాం కావడం — ఇది క్షమించ లేని నేరం ... పాపం!

రాజారావు తన పెళ్ళాంకేసి అదేపనిగా చూడ్డం వెంకటేశానికి ఏమాత్రం నచ్చలేదు.

ఆ తరవాత సుబ్బలక్ష్మి అందించిన కాఫీ కొద్దిగా చప్పరించి "అమోఘం ... అద్భుతం" అంటూ అరిచేశాడు రాజా రావు.


"ఏమిట్రా?"

"అదే ...మీ ఆవిడ చేసిన కాఫీ."

సుబ్బలక్ష్మి మరోసారి సిగ్గుపడింది.

"సుబ్బలక్ష్మిగారు! మీ కాఫీముందు అమృతం కూడా ఎందుకూ పనికిరాదు."

"అమృతం మీరు తాగారాండీ!"




తక్కువ అనేసింది సుబ్బలక్ష్మి.

"తాగానంటే ...తాగినట్టే గుర్తు మరి ... ఏది ఏమైనా మీరు కాఫీ చేయడంలో ఎక్స్‌పర్ట్."

"క్షమించాలి. ఆ కాఫీ నేను చేయ లేదు. మా వారు చేశారు."

రాజారావు నోట్లోంచి మాట రాలేదు. ఆ తరవాత మిగిలిన కాఫీ అతికష్టం మీద తాగగలిగాడు.

ఆ రాత్రి మిత్రులిద్దరూ బార్‌లో నడితప్ప తాగేసి, ఒళ్ళు మరిచిపోయారు.

వెంకటేశం ఇంటికి వెళ్ళాలనే ప్రయ త్నంలో చాలాసార్లు లేవడానికి కుర్చీ లోంచి కదిలినా కొంచెం కూడా లేవలేక పోయాడు.

రాజారావుకి డోస్ఎక్కువై డోక్కో లేదు గానీ, అతని నోట్లో నుంచి అసహ్యంగా మాటలు రాలిపడుతున్నాయి

"ఇంత అందగత్తెను. . .నేనెప్పుడూ చూడ్లేదు. . .ఆమె అందాన్ని ఆరాధించ

ళ్లని. . .నే నెందుక్కు. . . నా బతు కెందుక్కు. నా విస్కి బాట్లెందుక్కు. . అరె(రోయ్, వెంకటేశం! దాన్ని కట్టేసుకొని ఎంత పని చేసేశావు (రోయ్. . .అది నా క్యావాలి. . .ఐ వాంట్. . .?''

వెంకటేశానికి అతని మాటలు వినిపించాయిగాని అందులో అర్థం బోధపడేంత స్పృహ అతనికి లేకుండా పోయింది. కనుక అప్పటికి రాజారావు బ్రతికిపోయాడు.

ఆ మర్నాటి నుంచీ వెంకటేశం ఇంటికి రాజారావు రాకపోక లెక్కు వయ్యాయి.

వెంకటేశం ఇంట్లో ఉన్నా, లేకున్నా రాజారావు మాత్రం సుబ్బులక్ష్మితో బాతాఖానీ వేసేస్తున్నాడు.

సుబ్బులక్ష్మికి అతని మాటలు ఇబ్బంది కలిగించినా — ఏదో మొగుడి స్నేహితుడని సర్దుకుపోయేది.

అతని మాటలు ఒక్కోసారి ఆమెకు బోలెడు కోపాన్ని కూడా తెప్పించేవి.

''మీరు వెంకటేశాన్ని చేసుకుని ఏ మాత్రం సుఖపడిపోతున్నారో నాకు తెలీదు గానీ, మీ మొహంలో ఎప్పుడూ కళాకాంతులు కనిపించవు. ప్రస్తుతం మీ సుఖానికేం లోటు లేదుగా. . .ఉంటే చెప్పండి నేను తీర్చేస్తాను. . ''

ఆ మాట విన్న ఏ ఆడదైనా సరే ముందు పళ్ళు రాలగొట్టేస్తుంది. రాలకపోతేడేంటిస్ట్ దగ్గరికి మోసుకు పోయి మరీ పీకించేస్తుంది.

సుబ్బులక్ష్మి కనుక—అందునా వెంకటేశంలాంటి 'శ్రీరామచంద్రుడి'తో కాపురం చేస్తూంది కనుక, ఆనాడు అశోకవనంలో సీత ముందు రావణా సురుడు ఎన్ని అశ్లీల పద్యాలు పాడినా, మరెన్ని అసభ్య పలుకులు పలికినా, పూరకుండి పోయిన సీతలా, సుబ్బులక్ష్మి కూడా అతన్ని ఏమీ అనలేకపోయింది.

కనీసం రాజారావు అనే మీ స్నేహితుండు. . .ఇటువంటి తుచ్ఛ మైన వాగుడు వాగుతున్నాడని మొగుడితో కూడా చెప్పలేకపోయింది.

ఎందుకంటే, ఉత్తమ జాతికి చెందిన స్త్రీలు సమస్త విషయాల్ని తమలో దాచుకొని మొగుడి మనసును నొప్పించక మౌనంగా తనువు ఇచ్చేదరట.

సుబ్బులక్ష్మిలాంటి ఆడవాళ్ళు నూటికి ఒక్కరున్నా చాలు—శకముందు ఏ ఆడదాని కారణంగా మగ పుంగవులు వెత్తుర్ల్ల కారేలా బుర్రలు బద్దలు చేసుకోరు.

రాజ్యాలు—రాజరికాలు వాటం కాకుండా ప్రస్తుతం అవి లేవు కనుక ఎటువంటి ద్వేషాలు— ఈర్ష్యలు— వైషమ్యాలకు పోకుండా అందరూ సోదరులై పిండవుల్లా కలకాలం జీవింతురు గాక—సుఖింతురు గాక!

తను ఇంట్లో లేని సమయాల్లో రాజారావు ఇంటికి రావడం బొత్తిగా వెంకటేశానికి నచ్చలేదు.

ఒకసారి రాజారావుని బార్‌కి మోసుకుపోయి, బీర్ కొట్టించేసి మరీ వేడుకున్నాడు. 'కావాలంటే మా పక్కింట్లోకి వెళ్ళు. . .ఆ ఇంట్లో ఉన్న అందమైన అమ్మాయిలతో మాట్లాడు. . .ఇంకా కావాలంటే రోడ్డు మీద నడిచిపోయే అమ్మాయిల వెనుకపడి వాళ్ళింటివరకూ పో. . . అంతేగాని మా ఇంటికి రాకు. . .వచ్చి నాకున్న ఒకే ఒక్క పెళ్ళాంతో మాట్లాడకు. . . నీ పసలే మంచోడివి కావు. . .'' అంటూ ఏడ్చేస్తూ మొత్తుకున్నాడు.

ఆ మాటలకు రాజారావు చిద్విలా సంగా నవ్వాడు. 'చూడవోయ్ వెంకటేశం నేనొక సౌందర్యారాధకుణ్ణి. . .అందాన్ని ఆరాధించడమేగానీ అనుభవించను. . . అసలు నేను అంతటి వాడిని కాను. . . నా మాట నమ్ము. . .''

వెంకటేశం అతని మాటల్ని నమ్మ లేదు. మరో అరగంటసేపు బ్రతిమ లాడుకున్నాడు.

రాజారావు ఎంతమాత్రమూ ఒప్పుకోలేదు.

దానితో ఒళ్ళు మండిపోయింది వెంకటేశానికి.

చిత్తుగా తాగిన రాజారావుని చిత్తు చిత్తుగా తన్నేశాడు— మరో సమ యంలో అయితే అతన్ని తన్నే ధైర్యం వెంకటేశానికి ఉండకపోను.

ఆ మర్నాటి నుంచి రాజారావు వెంకటేశం ఇంటివైపు చూడడం లేదు. ఆ వీధిలోకే రావడం మానేశాడు. ఈసారిగానీ అతనింటికి వెళ్ళినా, వెళ్ళినట్టు తెలిసినా, అతని కంటబడ్డా తనని మర్డర్ చేయడానికి కూడా వెంకటేశం వెనుకాడడేమో నన్నంత భయం పట్టుకుంది రాజారావుకి.

అటు పిమ్మట రాజారావుకి మనశ్శాంతి కరవైపోయింది. మందు కొట్టేసి, పిచ్చివాడిలా రోడ్ల వెంట పడసాగాడు.

అతనికున్న మానసిన రోగమేమిటో

GLADSTONE

ఆటోమ్యాటిక్ అండ్ నాన్ ఆటోమ్యాటిక్ ఐరన్స్
ఊహించినట్లే ఇస్త్రీ చేయండి.



వేడి మరీ ఎక్కువైన అపాయాన్ని ఊహించకండి. గ్లాడ్‌స్టోన్ ఆటోమ్యాటిక్ ఐరన్స్ టెంపరేచర్ కంట్రోల్ (అదుపులో వుంచిన శీతోష్ణస్థితి)తో తయారు చేయబడినాయి అందుకే వాటంతట అవే ఏ బట్టకు కావల్సిన వేడిని ఆ బట్టకు ఇస్తాయి. కంట్రోల్‌ను సెట్-చేసి ఏ ముడతలు పడకుండా ఇస్త్రీ చెయ్యండి అప్పుడే చాకలి ఇస్త్రీ నుంచి వచ్చినట్టుంటాయి.

గ్లాడ్‌స్టోన్ ఆటోమ్యాటిక్ ఐరన్స్ మీకు రెండు విధాలా నచ్చేలా లభ్య మౌతున్నాయి—ఆటో సుప్రీమ్ మరియు ఆటో డీలక్స్. నాన్-ఆటోమ్యాటిక్ స్టాండర్డ్‌లో కూడా లభిస్తున్నాయి. మీకు కావల్సిన దానిని ఏదైనా ఎంచుకోండి. అవి అన్నీనూ విశ్వసనీయమైనవే.

గ్లాడ్‌స్టోన్ వారి మిగతా ఉత్తమమైన తయారీలలా ఇవి సర్వదా మన్నేలా తయారు చేయబడినాయి.


మీ ఇంటికి ఉపయోగపడే సామగ్రిలన్నీనూ...ఒకే దగ్గర లభిస్తున్నాయి.



GLADSTONE జీవిత కాలపు మన్నికలో ఒక నాణ్యత:

గ్లాడ్‌స్టోన్ లాయల్ అండ్ కం. లిమిటెడ్ కలకత్తా-700 016

React-C/GL-12 Tel/82



ఎవరికీ అర్థం కాదు.

అతను ఎవరికీ చెప్పడు. చెబితే ఎదుటవాళ్ళు అసహ్యించుకోవడమేగాక తిట్టే, కొట్టే ప్రమాదం కూడా ఉంది. అంతేగాకుండా పెళ్ళయి, పెళ్ళాంతో కాపరం చేసుకుంటున్న వాడెవడూ అతన్ని ఇంటికి ఆహ్వానించ లేడు.

వెంకటేశం కూడా రాజారావుని పట్టించుకోవడం లేదు.

అలా చాలా రోజులు గడిచిపోయింది

ఒకరోజు రాజారావుతో ఎవరో అన్నారు 'ఈ సంగతితెలుసా రాజారావ్? మన వెంకటేశం పెళ్ళానికి టైఫాయిడ్. పరిస్థితి చాలావిషమంగా ఉందట. .''

రాజారావుకి కాళ్ళూ చేతులూ ఆడలేదు. చాలా కంగారుపడిపోయాడు.

ఆ కంగారులో తిన్నగా వెంకటేశం ఇంటికి వచ్చేశాడు. ఇంటికి తాళం వేసి ఉంది. పక్కింట్లో ఎంక్వయిరీ చేయగా—కేరాఫ్ గవర్నమెంట్ హాస్పటల్ అని తెలిసింది.

అటునుంచి అటే హాస్పిటల్ చేరుకున్నాడు.

ఒక అరగంటపాటు కతియుతిరగ్గా ఆఖరికి సుబ్బలక్ష్మి ఉన్న వార్డ్ తెలిసింది. ఆమె బెడ్ ప్రక్కన వెంకటేశం పీక్కుపోయిన మొహాన్ని తగిలించుకుని మరీ కనిపించాడు.

ఆమెను చూసిన రాజారావుకి ఎందుకో దుఃఖం ముంచుకొచ్చింది.

ఆమె మంచానికి అతుక్కుపోయి—ఎండిపోయి—పాలిపోయి శవంకన్నా ఘోరంగా ఉంది. ఆ మొహంలో చావు కళ స్పష్టంగా కనిపిస్తూంది.

"వెంకటేశం ఎంత ఘోరం జరిగిపోయిందిరా" అన్నాడు.

వెంకటేశం ఉలిక్కిపడి చూశాడు.

ఆ వెనువెంటనే వెంకటేశానికి ఆవేశం వచ్చేసింది...''యూ బాస్టర్డ్. . నువ్వెందుకొచ్చావురా' అంటూఅరిచేశాడు.

"ఆమె పరిస్థితి తెలిసి మనసు ఉండబట్టలేక వచ్చేశాను."

"నీకెందుకు దాని మీద మనసు!''

"అపార్థం చేసుకోకురా. . .నేనొక వెధవనే కావచ్చు. . .కానీ నాలో సౌందర్యారాధన ఉంది. . .వాడిపోతున్న పువ్వును. . .అస్వస్థతగా ఉన్నఆడదాన్ని చూస్తే నాకు జాలి. . .''

"నీ సంగతి నాకు బాగా తెలును గానీ. . .ముందు బయటకు నడు''

''ఆమెతో ఒక్క మాట మాట్లాడే అవకాశాన్ని నాకివ్వలేవా?''

"గెటవుట్. . .''

"ప్లీజ్ హియర్ మీ. . ."

"నథింగ్ డూయింగ్. . .ఐసే యు గెటవుట్ ఫస్ట్. . .''

రాజారావు మాట్లాడలేదు. ఒక క్షణం ఆమె మొహంలోకి చూసి వెనుదిరిగిపోయాడు.

ఆ తరువాత మరో మూడు రోజులకు తెలిసిన విషయం ఏమిటంటే సుబ్బలక్ష్మి చనిపోయింది.

అక్కడ వెంకటేశం ఏడ్చాడో లేడో తెలియదు గానీ—రాజారావు మాత్రం తెగ ఏడ్చాడు.

"ఒక పూవు రాలిపోయింది. . . ఒక జీవితం ముగిసిపోయింది. . .'' అంటూ సోలో సాంగ్స్ పాడుకున్నాడు.

నిజంగా రాజారావు పిచ్చివాడు—

కనుకనే పరాయి ఆడదానికోసం పిచ్చిగా ఏడ్చాడు.

సొంత పెళ్ళాల కోసమే ఏడ్వలేని మగాళ్ళు—పరాయివాడి పెళ్ళాం గురించి ఏడ్వడం!

ప్రపంచంలో పెళ్ళాం తప్ప పరాయి ఆడవాళ్ళందరూ అందంగానే ఉంటారని ఇటువంటి సందర్భాల్లో అనుకోక తప్పదు.

సుబ్బలక్ష్మి చనిపోయిన ఆరు నెలల తర్వాత వెంకటేశం ఎంతో సంబరంగా మరో పెళ్ళి చేసుకున్నాడు.

మొదటి పెళ్ళాం మీది ప్రేమను రెండో పెళ్ళాం మీద కంటిన్యూ చేస్తూ, మరింత హాయిగా కాపరం చేస్తున్నాడు.

ఈసారి రాజారావుకి ఫోన్ చేసి, ఇంటికి పిలిపించి, భార్యను పరిచయం చేయలేదు గానీ, అసలు రాజారావు అనేవాడు ఏమయిపోయుంటాడంటూ ఆలోచించాడు.

ఎందుచేతనో అతన్ని చూడాలనిపించింది.

అనుకున్న ప్రకారం రాజారావుని వెతుక్కుంటూ ఆఫీసుకి వచ్చాడు.

అక్కడ రాజారావు కనిపించలేదు కానీ, అతని గురించి చాలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయి.

ఇటీవలి కాలం నుంచీ రాజారావు ఆఫీసుకి రావడం లేదనీ. . .కనీసం సెలవు కూడా పెట్టలేదనీ. .త్వరలోనే ఉద్యోగం వూడే ప్రమాదం ఉందనీ. . . తెలియడమే కాకుండా—!

రాజారావుకి అతి ముఖ్యమైన స్నేహితులు మరొక ముఖ్యమైన విషయాన్ని చెప్పారు. అది విన్న వెంకటేశం ఆ విషయాన్ని అసలు నమ్మలేకపోయాడు.

తను విన్నదాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలనిపించింది.

వెంటనే వెంకటేశం శ్మశానానికి వచ్చాడు.

అక్కడ కనిపించిన దృశ్యం అతని మతిని పోగొట్టేసింది.

అక్కడ రాజారావు అనబడే సౌందర్యారాధకుడు—పిచ్చివాడిలా ఒక సమాధి ముందు కూర్చుని, ఏదో పోగొట్టుకున్నవాడిలా ఆ సమాధికేసి తదేకంగా చూస్తూ కనిపించాడు.

ఆ సమాధి సుబ్బలక్ష్మిది!

నిజమే! అందమైన ప్రతి వస్తువూ బాధాకరమైందే కాకుండా ఆ అందాన్ని ఆరాధించే హృదయం ఉన్న ప్రతివాడూ పిచ్చివాడే—! ★